Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 187 | Thusday : 03.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :187 | గురువారం 3 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4




## నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి?

- డీకేఎస్ ఆసక్తికర వ్యాఖ్యలు
- బీజేపీ, జేడీఎస్‌ల సెటైర్లతో అది జరగొచ్చని జోరుగా ప్రచారం
- కర్ణాటకలో ముఖ్యమంత్రి త్వరలోనే మారతారంటూ ఊహాగానాలు
- "నన్ను సీఎంగా చేయాలని నేరు ఎవరినీ కోరలేదు
- నాకు మద్దతుగా మాట్లాడమని ఎవరినీ పురమాయించలేదు

2





# వికాసం వైపు..

## కుప్పం రూపు రేఖలు మార్చేందుకు అద్భుతమైన ప్రణాళికలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కుప్పం :**

బ్రాండ్ కుప్పం ఎస్టాబ్లిష్ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదన్నారు. కానీ ప్రస్తుతం ఆ దిశగా కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామని స్పష్టం చేశారు. బుధవారం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం కుప్పంలో ప్రజావేదిక పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్ట్ అంటేనే అభివృద్ధన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్ట్ రాబోతోందని తెలిపారు. రూ. 850 కోట్లతో కుప్పం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తామని చెప్పారు. అయితే ఈ ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇవ్వవద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని స్పష్టం చేశారు. రాజధాని అమరావతికి భూములిచ్చారని.. వారందరికి ప్యాకేజీ ఇచ్చామని గుర్తు చేశారు.కుప్పంలో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు తాను.. మీ వెంట పడతానని పేర్కొన్నారు. ఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతంగా విద్యుత్ తయారు చేసుకోవచ్చునని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్య ఘర్ - మిగతా3లో



## తాడేపల్లిలో లోకేశ్ తొలి అడుగు

3

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి టౌన్**

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మహానాడు కాలనీలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. లోకేశ్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా తామెదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. రిటైనింగ్ వాల్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ఆరా బీసీ సామాజిక వర్గానికి చెందిన వెదుళ్ల మధుబాబు ఇంటికి వెళ్లిన మంత్రి లోకేశ్.. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 'మా దశాబ్దాల కల... ఇంటి పట్టా అందించారు. రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం.



## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్

- ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోంది
- భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లింది
- హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చింది
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే

2

## కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

- ఆకస్మిక మరణాలకు.. కొవిడ్ టీకాలకు సంబంధం లేదు..
- స్పష్టం చేసిన ఐసీఎంఆర్-ఎయిమ్స్ స్టడీ..!
- భారత వైద్య పరిశోధనా మండలి ఎయిమ్స్ సంయుక్తంగా అధ్యయనం
- కరోనా మహమ్మారి తర్వాత 40 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారిలో హార్ట్ ఎటాక్స్ పెరిగినట్లు నివేదికలు

2






## టెక్నికల్‌గా కాంగ్రెస్ సీఎం.. కానీ హృదయం ఇంకా టీడీపీలోనే ఉంది

- గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు మరణ శాసనం కాబోతున్నది
- భయం లేని కోడి బజార్ల గుడ్డు పెట్టినట్లు ఉంది రేవంత్ తీరు
- బనకచర్ల మీద బొంకుడు రాజకీయాలు బంద్ పెట్టు
- బ్యాగులు మోసి బ్యాడ్ మెన్‌గా పేరు తెచ్చుకున్నడు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

3

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- సిగాచి యాజమాన్యం ప్రకటన
- ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన
- సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ
- పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తాం
- ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు
- ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నాం
- ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు. ప్రమాదంలో 40 మంది మృతి చెందారని, మరో 33 మందికి - మిగతా3లో



## షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- ఆడియో లీక్ వ్యవహారంలో.. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ కోర్టు ధిక్కరణ కింద ఆమెకు ఈ శిక్ష విధించిందని సమాచారం.
- గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్
- ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదు

2

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్

- ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?
- నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచనలో కేంద్రం
- ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా.

2

## ఆచూకీ గల్లంతైనవారు బతికే అవకాశాలు తక్కువ

- పాశమైలారం ఘటన.. 18 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు
- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది
- మంత్రి దామోదర రాజనర్సింహ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, పాశమైలారం**

పాశమైలారంలోని పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు 36 మంది మరణించారని.. ఇంకా 11 మంది కార్మికుల ఆచూకీ దొరకడం లేదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. పేలుడు సంభవించిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆచూకీ గల్లంతైనవారు బతికే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు. 18 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు జరుగుతున్నాయని - మిగతా3లో



# ముఖ్యమంత్రిచంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం.నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆయన సారధ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని ఎంపీ దగ్గుమళ్ళ అన్నారు..కుప్పాన్నీ ప్రపంచ చిత్రపటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన యువ నాయకుడు పవన్ ప్రసాద్ నియోజకవర్గ సమస్యలను మాజీ సీఎం దృష్టికి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన గ్రామసర్పంచ్ డి.వి డిల్లెయ్య కుమారుడు పవన్ ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి నివాసంలో కలిశారు. బుధవారం విజయవాడలోని తాడేపల్లి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ డివి డిల్లయ్య కుమారుడు పవన్‌ప్రసాద్ కలిశాడు. ఆయనకు సాలువ కప్పి సన్మానం చేశాడు నియోజకవర్గంలోని సమస్యలు, సోషల్ మీడియా, కూటమి ప్రభుత్వం పనితీరుపై పనితీరును ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సీపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందిస్తామని తెలియజేసినట్లు మీడియాకు తెలిపారు.

## పుంగనూరులో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**పుంగనూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02**





పలమనేరు శాసనసభ్యులు నూతన కాల్వ అమరనాథ్ రెడ్డి, 66వ జన్మదిన వేడుకలను మన పుంగనూరు పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. మన అమర నాథ్‌రెడ్డి, మనపుంగనూరు శాసనసభ్యులుగా ఉన్నపుడు మన పుంగనూరు పట్టణానికి ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి మన అమరనాథ్ రెడ్డి 2000వసం,, పుంగనూరు పట్టణంకు వరదలు వచ్చిన సమయంలో కొంత మంది పేద వాళ్ల ఇండ్లు అవరదలలో కొట్టుకు పోతే వాళ్లకు వెంట నే నక్కబండ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఇచ్చి వారికి ఇంటి నిర్మాణాలు చేసి ఇవ్వడం జరిగింది ఏ రోజు అ ప్రాంతం ఒక్క మినీ పుంగనూరుగా వెలసింది అదే విధంగా నాటి నుండి నేటి వరకు అధికారం ఉన్న లేకున్న నిత్యం పజలకు అందుబాటులో ఉంటూ పజా సమస్యలు ఎవైనా ఆయన తక్షణం స్పందించడంలో ఆయనకు ఆయనే సాటీ అని మరొక్క సారి తెలియచేయు చున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మధుసూదన్ రాయల్, అనిల్, నూరుల్లా,మోహన్ నాయుడు, షబ్బీర్, జగదీష్, పులిచెర్ల, ఇనాయితుల్లా, గురుప్రసాద్, ముబారక్, గంగాధర్, ముజ్జు, రాంపల్లి బాబు, మల్లేష్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేస్తాం

## స్వర్ణకుప్పం ప్రాజెక్టులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభం అనంతరం మాట్లాడిన సీఎం.









**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
విధ్వంసంచేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నాం. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం.రూ. 3890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం,కుప్పంలో చివరి ఆయ కట్టు వరకూ నీళ్లు తీసుకువస్తాం.ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం, అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమంగురించి మాట్లాడే హక్కు ఉంటుంది.అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ.గతేడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం. ప్రజలంతా ఆశీర్వదించబట్టే ఏడాదిగా సుపరిపాలననురాష్ట్రంలో అందిస్తున్నాం.కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన పనుల్ని చేస్తున్నాం.ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి అయ్యాయి. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పని చేసాం. గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం.నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం నేడు దీపం 2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం, స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం. కుప్పం నియోజక వర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్ ఉంది.చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి బ్రాండ్ కుప్పం ఎస్టాబ్లిష్ చేస్తాం.గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదు. ఇప్పుడు ఆ దిశగా కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. కుప్పంలో ఎయిర్ పోర్టు రాబో తోంది. ఎయిర్ పోర్టు అంటే అభివృద్ధి.రూ. 850 కోట్లను కుప్పం విమానాశ్రయానికి ఖర్చు చేయబోతున్నాం, విమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. ఎయిర్ పోర్టుకుభూమి ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాం, అమరావతి రాజధానికి భూములిచ్చారు. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం. కుప్పంలో ప్రతిఇంటిపై నా సోలార్ ప్యానెల్ ఉండాలి.ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతాను.ఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తు న్నాం,బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం, సూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదు. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలి. వ్యవసా య మోటార్లకు సోలార్ ప్యానెళ్లుబిగించు కోవచ్చు.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తాం. కుప్పం రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తాం,చెన్నై కి,బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌక ర్యంగా ఉంటుంది. పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి 4 లేన్ల రహదారి వేస్తు న్నాం.కుప్పం నుంచి హెసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం.కృష్ణగిరి, బెంగళూరు, కోలార్,చెన్నైలకూ మధ్య కేంద్రంగా కుప్పం మారుతుంది. బ్రహ్మాండ మైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది. కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఓ అద్భుతమైన ప్రణాళిక తయారు చేశాం.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళికచేస్తున్నాం. కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం. నియోజకవర్గం లోని ప్రతీఇంటికీ ఆవులను ఇచ్చాం. అదే ఇప్పుడు ప్రతి ఇంటికీ ఆదాయాన్ని సమకూరుస్తోంది. వచ్చే రోజుల్లో కుప్పంలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి, 130 ఇ-ఆటో లతో చెత్త సేకరణ చేస్తున్నాం.ఎలక్ట్రిక్ ఆటోలతో తడిచెత్త, పొడిచెత్త సేకరిస్తున్న తొలి నియోజక వర్గంగా కుప్పం మారింది. పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిది ద్దేలా కార్యాచరణ చేస్తున్నాం, హార్టీ కల్చర్ హబ్ రాయలసీమ అయితే దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది. వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి, కల్పిస్తున్నాం. కుప్పంలో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ - టాటా తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నాం. కుప్పం నియోజక వర్గం కోసం జననాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తాం.10,393 మంది బంగారు కుటుంబాలు కుప్పంలో ఉన్నాయి. వీరందరికీ మార్గదర్శులను అనుసం ధానంచేస్తాం, చంద్రబాబు నాయుడు, ముఖ్య మంత్రి. సంక్షే మం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేస్తున్నాం. వచ్చిన ఆదాయం పేదవారికి కేటాయించాలి, అదే సమయం లో అభివృద్ధికూడా చేయాలి, గతప్రభుత్వ హయాంలో రాష్ట్రా న్ని సర్వనాశనం చేశారు. ఈ సారి జరిగిన విధ్వం సాన్ని తలచుకుంటేనే భయం వేస్తోంది.రూ.10 లక్షల కోట్ల అప్పులు, అసలూ, వడ్డీలు కలిపి కట్టాలి, రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ పడకేసేలా చేసింది గత ప్రభుత్వం.కేంద్రం ఇచ్చిన డబ్బుల్ని కూడా వేరే వాటికి ఖర్చు పెట్టేసి వివిధ పథకాలను అస్తవ్యస్థం చేసింది గత ప్రభుత్వం. ప్రజల్ని కష్టపెట్ట కూడ దన్నలక్ష్యం తోనే సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నాం కొవ్వూరు నియోజకవర్గంలో ఓ చర్మ కారుడ్ని పలకరించి, డప్పు కళాకా రుల కిచ్చే పెన్షన్ ఇచ్చాను.. ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగించింది.ఏ రాష్ట్రమూ ఏపీలో ఇస్తు న్నంత పెన్షన్లు ఇవ్వడం లేదు.కుప్పం పక్కనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి.. అక్కడా ఇలా పెన్షన్లు ఇవ్వడంలేదు, దివ్యాంగులకు 12 రెట్ల మేర పెంచి పెన్షన్ ఇస్తున్నాం కిడ్నీ లాంటి వ్యాధి,గ్రస్తులకు కూడా ప్రభుత్వం సాయం చేస్తోంది. మంచానికే పరిమిత మైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం.మీ ఇంటికి పెద్ద కొడుకు తరహాలో సేవచేస్తు న్నా,కష్టాల్లో ఉన్న ప్రజల్ని ఆదుకోవటం కూటమి ప్రభుత్వ బాధ్యత.ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం అమలు చేశాం. ఐదు గురు పిల్లలు ఉంటే ఒకేసారి రూ.75 వేలు చెల్లించాం. భవిష్య త్తులో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తూ నే ఉంటాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు చెల్లిస్తాం. గత ప్రభుత్వం రూ.7500 మాత్రమే ఇచ్చింది దానికి రెట్టింపు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది. దీపం కింద గ్యాస్ పథకం, పెంచిన పెన్షన్లు, తల్లికి వందనం కింద పిల్ల లందరికీ ఆర్థికసాయం చేశాం. ఏ నాయకుడు ప్రజలకు అండగా నిలుస్తారు, జీవితాల్లో వెలుగులు నిండుతాయో వారినే ఆదరిం చాలి.3775 పెన్షన్లు కుప్పంలో అదనంగా ఇస్తున్నాం, రాష్ట్రంలో అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలని నిర్ణ యించాం. చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి. కుప్పంలో 400 మంది డ్వాక్రా మహిళలకు ఇ-సైకిళ్లను అందిస్తున్నాం. ఎక్కువ శ్రమ లేకుండా సైకిల్ తొక్కవచ్చు.. వ్యాయామం కోసం కూడా సైకిల్ తొక్కాలి.అందుకే సైకిల్ ఈజ్ ది బెస్ట్, సైకిల్ తొక్కితే ఆరోగ్యం - ఆనందం, సైకిలే శాశ్వతం.వన్ ఫ్యామిలీ వన్ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహికుల్ని ప్రోత్సహిస్తాం.గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు.

22ఏ భూముల్ని ఇష్టానుసారం అమ్మేశారు. రాష్ట్రంలో భూవివాదాలు లేకుండా, ఆక్రమణలు లేకుండా కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది.గతంలో క్వార్టర్ బాటిల్ తాగినానా యాగీ చేశారు. అఘాయిత్యాలు చేశారు. రౌడీయిజం చేస్తే ఆటలు సాగనివ్వను ప్రస్తుతం ఉన్నది సీబీఎన్-2014 కాదు.. సీబీఎన్-1995,9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని కైన నాపై ఎప్పుడై నా నేరారోపణలు ఉన్నాయా..?ఇప్పుడు కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. బాబాయిని చంపి నాపై నేరం మోపారు. కారుకింద వారి కార్యకర్తల్నే తొక్కించి.. కుక్కపిల్లలా రోడ్డు పక్కన పడే శారు.ఇప్పుడు వారి కార్యకర్త మరణానికి కారణం ప్రభుత్వమేనంటున్నారు. కోడికత్తి, గులక రాయి లాంటి డ్రామాలాడి నాపైనే నెపం పెట్టారు. హత్యా రాజకీయాలు, శవరాజకీయాలు చేయను.. నాకు తెలిసింది, ప్రజాహిత రాజకీయాలు మాత్ర మే.రాక్షసులపై యుద్ధంచేస్తున్నా.. అభివృద్ధి సంక్షేమ కోసం యజ్ఞం చేస్తున్నా.. యజ్ఞ ఫలితాలను ప్రజలకు అందిస్తాను. తప్పు చేసే వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలు అందుతున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే పౌరసేవలు అందేలా వాట్సప్ గవర్నెన్సును రూపొందించాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమస్కు పరిష్కారం లభించేలా కార్యాచరణ చేపడుతున్నాం. కులాలు మతాలు కాదు కావాల్సింది అభివృద్దే. తద్వారా నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి.. అందుకే నెల రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడుతున్నాం. అని ఆయన తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,కడా పిడి వికాస్ మరమ్మత్,ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,డాక్టర్ సురేష్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్,మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్డిఓ శ్రీనివాసరాజు,అంబ మహేష్, సునీత మహేష్, పవిత్ర (యోగ ఎం.ఎస్.సి) మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుప్పం ప్రజల రుణం తీర్చు కుంటా.... ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,!!

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 02:**



కుప్పం నియోజకవర్గం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పం నియోజకవర్గం జూన్ 2, 3 తారీకుల్లో పర్యటన లొభాగంగా బుధ వారం రోడ్డు మార్గంలో కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం తుమ్మిసి మోడల్ స్కూల్ వద్ద బహిరంగ సభలో ప్రసంగించిన చంద్రబాబు నాయుడు సమైక్యాంధ్ర లో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా నవ్యాంధ్రప్రదేశ్లో రెండవసారి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశాన్ని కల్పించిన కుప్పం నియోజకవర్గ ప్రజలకు తొలిత ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నేడు సుపరిపాలనలో ఏడాది కాలం పూర్తిచేసుకుని కుప్పానికి 1293 కోట్ల నిధులతో ప్రారంభోత్సవం చేసుకున్నాం, ఇందులో 125 కోట్ల పనులు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు అనంతరం కుప్పంలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు వివరించారు హంద్రీనీవా ద్వారా శ్రీశైలం నుంచి కుప్పానికి సాగునీరు 85 కోట్లలో 47 కిలోమీటర్ల పూర్తి చేసి మొత్తంగా శ్రీశైలం నుంచి కుప్పంకు నీళ్లు రావాలి అంటే సుమారు 550 కిలోమీటర్లు అనేక పంప సెట్లు పెట్టి కాలువను వెడల్పు చేసి 3890 కోట్ల రూపాయలు భయంతో 3890 కోట్ల రూపాయలు వ్యయంతో ఈ సంవత్సరం కుప్పానికి నీళ్లు తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా 288 కిలోమీటర్లకు బీటీ రోడ్లకు గాను 80కోట్లు నిధులు 101 కిలోమీటర్ సిసి రోడ్లకు గాను 47.75 లక్షలు మంజూరు చేసామని అదేవిధంగా కుప్పం నియోజకవర్గంలో మరుగుదొడ్లు లేని వంటగ్యాసులేని ప్రతి ఇంటికి వంట గ్యాస్ ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం అని తెలిపారు ప్రాథమిక పాఠశాలలకు నియోజకవర్గంలో 10 కోట్ల 36 లక్షలతో మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు సుజల స్రవంతి త్రాగునీరు తిరిగి గ్రామాల్లో పునరుద్దిస్తామని హామీ ఇచ్చారు ఏరియా ఆసుపత్రిలో పునరుద్ధరణకు నిధులుమంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు అదేవిధంగా కుప్పం నియోజకవర్గం లో 29 పనులను 2026 సంవత్సరంపూర్తిచేయాలని పూర్తి చేయాలని ద్రుడ సంకల్పంతో ఉన్నట్లు సీఎం తెలి తెలిపారు కుప్పం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు గాని సిసి రోడ్డు గానీ ఏర్పాటు చేసే కుప్పం నియోజకవర్గంలో అన్ని రోడ్లకు శ్రీకారం చుడతామనిగ ఆయన హామీ ఇచ్చారు గ్రామాల్లో మురికి నీరు కాలువలకు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని ఆయనే సందర్భంగా తెలిపారు పాలరు ప్రాజెక్టు లో మరమ్మతులకు గురైనటువంటి అన్ని చెక్డాములను పునరుద్దిస్తామని ఇందుకు 80 కోట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు నియోజకవర్గంలో ఆలయాలు అభివృద్ధి కొరకు 50 కోట్లను కేటాయించినట్లు ఆయన నియోజకవర్గంలో పది లక్షల లీటర్ల పాల ఉత్పత్తిని పెంపొందించడమే ముఖ్య ఉద్దేశంగా ఆయన అన్నారు సౌర విద్యుత్ ఉత్పత్తిని కుప్పం నియోజకవర్గ మొత్తం తీసుకువస్తామని ఆయన ఘంటపదంగా చెప్పారు ఈ ఐదు సంవత్సరాల్లో కుప్పం స్వర్ణకృపముగా తీర్చిదిద్దే బాధ్యత తాను ఈ ఐదు సంవత్సరాల్లో కుప్పం స్వర్ణకృపముగా బాధ్యత తాను తీసుకుంటానని కుప్పం నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు డాక్టర్ బి.ఆర్ సురేష్ మాజీ ఎమ్మెల్సీ వారి శ్రీనివాసులు చిత్తూరు ఎంపీ దగ్గుమర్ల ప్రసాద్ , జిల్లాకలెక్టర్ సమిత్ కుమార కడపిడి వికాస్ చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, మరియు కుప్పం నియోజకవర్గ నాయకులు శాంతిపురం మండల నాయకులు పెద్ద ఎత్తున కుప్పం నాలుగు మండలాల ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కుప్పం రూపు రేఖలు మార్చేందుకు అద్భుతమైన ప్రణాళికలు






-మొదటిపేజీ తరువాయి

పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదని.. అలాగే విద్యుత్ ఛార్జీలు కట్టే పరిస్థితి కూడా ఉండదన్నారు. కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకో వచ్చునని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సైతం సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చునని.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తామని వివరించారు. ఇక కుప్పం రైల్వేస్టేషన్ ఆధునీకరిస్తామన్నారు. చెన్నై, బెంగళూరు వెళ్లే వారికి ఇది మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. పలమనేరు నుంచి కృష్ణగిరి వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు. కుప్పం నుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. కృష్ణగిరి, బెంగళూరు, కోలార్, చెన్నైలకూ మధ్య కేంద్రంగా కుప్పం మారబోతుందని వివరించారు. కుప్పంలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరగబోతోందన్నారు. కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఒక అద్భుతమైన ప్రణాళిక తయారు చేశామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చానని వివరించారు. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తామని స్పష్టం చేశారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకు వస్తామని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తామన్నారు. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుందని తెలిపారు. అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అని ప్రశ్నించారు. అప్పు తెచ్చి అభివృద్ధి చేసి.. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యాక్రమాలను సమానంగా చేస్తున్నామని వివరించారు. వచ్చిన ఆదాయం పేద వారికి కేటాయించాలి.. అలాగే అదే సమయంలో అభివృద్ధి కూడా చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఈ సారి జరిగిన విధ్వంసాన్ని తలచుకుంటేనే భయం వేస్తోందన్నారు. రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. దీంతో అసలూ, వడ్డీలు కలిపి కట్టాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ పడ కేసేలా గత ప్రభుత్వం చేసిందని చెప్పారు. కేంద్రం ఇచ్చిన డబ్బుల్ని కూడా వేరే వాటికి ఖర్చు పెట్టేసి వివిధ పథకాలను అస్తవ్యస్తం చేసిందంటూ గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ప్రజల్ని కష్ట పెట్టకూడదన్న లక్ష్యంతోనే సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. కొవ్వూరు నియోజక వర్గంలో ఓ చర్మకారుడిని పలకరించి, డప్పు కళాకారులకిచ్చే పెన్షన్ ఇచ్చాను.. ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఏ రాష్ట్రమూ ఏపీలో ఇస్తున్నంత పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. కుప్పం పక్కనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలున్నాయని.. అక్కడా ఇలా పెన్షన్లు ఇవ్వడం లేదని గుర్తు చేశారు. దివ్యాంగులకు 12 రెట్ల మేర పెంచి పెన్షన్ ఇస్తున్నామన్నారు. కిడ్నీ తదితర వ్యాధిగ్రస్తులకు సైతం తమ ప్రభుత్వం సాయం చేస్తోందని వివరించారు. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు ఇస్తున్నామని పేర్కొన్నారు. మీ ఇంటికి పెద్ద కొడుకు తరహాలో సేవ చేస్తున్నానన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజల్ని ఆదుకోవటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. ఐదుగురు పిల్లలుంటే ఒకే సారి రూ. 75 వేలు చెల్లించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు చెల్లిస్తామన్నారు. గత ప్రభుత్వం రూ. 7,500 మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. దానికి రెట్టింపుగా కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దీపం కింద గ్యాస్ పథకం, పెంచిన పెన్షన్లు, తల్లికి వందనం కింద పిల్లలందరికీ ఆర్థికసాయం చేశామని చెప్పారు. ఏ నాయకుడు ప్రజలకు అండగా నిలుస్తారో.. జీవితాల్లో వెలుగులు నింపుతారో వారినే ఆదరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులం దరికీ పెన్షన్లు ఇవ్వాలని తమ ప్రభుత్వం నిర్ణయిం చిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# టెక్నికల్‌గా కాంగ్రెస్ సీఎం.. కానీ హృదయం ఇంకా టీడీపీలోనే ఉంది

హైదరాబాద్ : రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి టెక్నికల్‌గా కాంగ్రెస్ సీఎం.. కానీ హృదయం ఇంకా తెలుగు దేశం పార్టీలోనే ఉందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బాసన్ల గురించి తెలిసినంత సులువు కాదు, బేసిన్ల గురించి తెలుసుకోవడం అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. భయం లేని కోడి బజార్ల గుడ్డు పెట్టినట్లు ఉంది రేవంత్ తీరు. బనకచర్ల మీద బొంకుడు రాజకీయాలు బంద్ పెట్టు. బ్యాగులు మోసి బ్యాగ్ మెన్‌గా పేరు తెచ్చుకున్నడు. బనకచర్ల కోసం బొంకు మెన్‌గా మారిండు. టెక్నికల్‌గా కాంగ్రెస్ ముఖ్యమంత్రివి కానీ, హృదయం ఇంకా తెలుగుదేశంలోనే ఉంది. స్కూల్ ఏజ్, కాలేజ్ ఏజ్‌లో ఉన్న చంద్రబాబుతో నీ అనుబంధం మరిచిపోవడం లేదు. జులై 6, 2024 నాడు ప్రజా భవన్‌కు చంద్రబాబును పిలిచి విభజన హామీల ముసుగులో గోదావరి బనకచర్ల మధ్య చీకటి ఒప్పందం జరిగింది. ప్రజాభవన్ వేదికగా తెలంగాణ నీటి హక్కులకు మరణ శాసనం రాసిండు రేవంత్ రెడ్డి. సెప్టెంబర్ 13, 2024 నాడు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా విజయవాడలో చంద్రబాబును కలిసి బెజవాడ బజ్జీలు తిని బనకచర్లకు మద్దతు చెప్పి వచ్చిండు. ఈక్రమంలోనే.. నవంబర్ 15, 2024 నాడు ఏపీ–జీబీ లింక్‌కు సహకరించాలని నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు లేఖ రాశారు. ఆ తర్వాత వెంటనే డిసెంబర్ 31, 2024 నాడు నిర్మలకు మరో లేఖ. 80 వేల కోట్లు ప్రాజెక్టు కోసం ఆర్థిక సాయం అందించాలని చంద్రబాబు కోరారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. గోదావరి నీళ్ల తరలింపు కుట్రలు జరుగుతుంటే తనకేం తెలియనట్లు మౌనంగా ఉన్నదు, నటించిందు రేవంత్ రెడ్డి? ఈ చీకటి అధ్యాయం బయటపడదు అనుకున్నడు. మాకు రేవంత్, బాబు కుట్రలు తెలియగానే నిలదీశాం. జనవరి 24, 2025 నాడు మొట్ట మొదట నేను తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ పెట్టి అడిగిన. గడ్డి పీకుతున్నరా అని ప్రశ్నించిన. అప్పుడు నిద్ర లేచి జనవరి 22వ తేదీతో రాసినట్లు లేఖ సృష్టించి మీడియాకు విడుదల చేశారు. జూన్ 14, 2025 నాడు నేను పీపీటీ పెట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అదే రోజు పాత డేట్ వేసి లెటర్ విడుదల చేశారు. అసలు గోదావరి బనకచర్ల మీద పోరాడింది బిఆర్ఎస్, కర్రు కాల్చి వాత పెట్టింది బిఆర్ఎస్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అపెక్స్ కమిటీ మీటింగ్‌లో బనకచర్ల అనే పదం ఉందా..? రేవంత్ రెడ్డి ఎందుకు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నవు. ఒక్క పేరా చదివి ఎజెండా 5లో చెప్పిన అంశాలను ఎందుకు చదవలేదు. వరద జలాల వినియోగంలో రెండు రాష్ట్రాలు ఉపయోగపడే విధంగా, ఆమోదయోగ్యంగా వాడుకునేందుకు సంప్రదింపులు చేసుకోవాలని ఉంది. అంతే గాని అందులో బనకచర్ల అని ఉందా, నీళ్ళు తరలించుకుపో అని ఉందా.. ఎందుకు ఇంత చిల్లరగా మాట్లాడుతున్నావు రేవంత్ రెడ్డి. చంద్రబాబు ముందుకు రాలేదు, జగన్ ముందుకు రాలేదు, అది ముందుకు పడలేదు. ఇప్పుడు ముందుకు ఎలా పోతున్నది. బాబును ప్రజా భవన్ పిలిచిండు, ఉత్తమ్ బెజవాడ పోయి బజ్జీలు తిని అమోదం తెలిపిండు. ఎజెండా 5లో తెలంగాణ అనుమతి లేకుండా నీళ్ల డైవర్షన్‌కు ఒప్పుకునేది లేదని చెప్పిండు కేసీఆర్. నువ్వు రాసిన పీపీటీలోనే బనకచర్ల అనేది లేదు. నువ్వు హెడ్డింగ్ కావాలని 2016 గోదావరి పెన్నా అనుసంధానం అని పెట్టినవు. ఇంత చిల్లరగా, ఇంత చిచోరగా ఉన్నవు. దమ్ముంటే అసెంబ్లీ పెట్టు వాస్తవాలు బట్టబయలు చేస్తం. మైక్ కట్ చేయకు, కెమెరా తిప్పకు అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు మరణ శాసనం కాబోతున్నది**

గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు మరణ శాసనం కాబోతుంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి పేరుతో నాగార్జున సాగర్ కుడి కాలువను డబుల్ చేసి రోజుకి రెండు టీఎంసీల కృష్ణా జలాలను తరలించే కుట్ర జరుగుతుంది. మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా నిజాయితీగా పోరాడు.. తెలంగాణకు అన్యాయం చేయకు అని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మొత్తం నీళ్ళు వదిలేసిండు అంటడు రేవంత్ రెడ్డి.. 2.10.2020 నాడు కేసీఆర్.. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారు. అందులో ఏముంది 3000 టీఎంసీల మిగులు జలాలు సగటున ఉంటున్నాయి. ప్రస్తుతం ఉన్న 968 కాక, ఈ మూడు వేలలో వాటా కావాలని, మొత్తం 2918 టిఎంసీలు తెలంగాణ హక్కు అని స్పష్టంగా కేసీఆర్ రాశారు. గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి ఏమైనా చేసుకో అన్నడు మొన్న. నువ్వెవడివి తెలంగాణ హక్కులు వదిలి పెట్టడానికి అంటే నిన్న రేవంత్ రెడ్డి మాట మార్చిండు. వరద జలాల్లోనూ వాటా కావాలని నిన్న అంటున్నడు. 3000 టీఎంసీలు అనేది ఓసారి బ్రహ్మ పదార్థం అంటడు, రాచపుండు అంటడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. సముద్రంలో కలిసే జలాలు 58 ఏండ్ల సగటు 3వేల టీఎంసీల దాకా ఉంది. ఇది తెల్వక రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నడు. నదీ మార్గంలో నీళ్లు తేవాలని ఆనాడు కేసీఆర్, జగన్‌తో అన్నారు. అది కాదని భూభాగంలో నీళ్లు తరలించే ప్రయత్నం మొదలు పెట్టారు. కేసీఆర్ ఆదేశాల మేరకు 2022లో నేను ఢిల్లీ వెళ్లి షెకావత్‌కి లేఖ అందించాను. గోదావరి పెన్నా లింక్ అడ్డుకోవాలని కోరాను. గోదావరి బనకచర్ల ప్రాజెక్టులో కృష్ణా నీళ్ల మళ్లింపు కూడా ఉంది. డీపీఆర్‌లో క్లియర్‌గా పేర్కొన్నారు. రెండు నదుల నీళ్లు కొల్లగొడుతామని చెప్పారు. నాగార్జునసాగర్ కుడి కాల్వను డబుల్ చేసి, రోజుకు 2 టిఎంసీల చొప్పున వరద జలాల పేరిట బొల్లపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తామంటున్నరు. ఒకవైపు గోదావరి, మరోవైపు కృష్ణా నీళ్ల తరలింపు కోసమే గోదావరి బనకచర్ల ప్రాజెక్టు. ఏ విధంగా చూసినా గోదావరి బనకచర్ల తెలంగాణకు మరణ శాసనం కాబోతున్నది. నువ్వు అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ తెలంగాణ ద్రోహివే. నీళ్లు ఏపీకి దారాదత్తం చేసి తెలంగాణ ద్రోహిగా మిగిలిపోకు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**299 : 512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే.. బీఆర్ఎస్ ఒప్పుకున్నదంటే నాలుక చీరేస్తాం**

కృష్ణా నదిలో నీటి వాటాపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అబద్ధపు ప్రచారంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణాలో 299:512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే అని ధ్వజమెత్తారు. 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్ ఈ రేవంత్ రెడ్డి. అబద్ధాల వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా ఉందన్నారు హరీశ్‌రావు. బయట వాళ్లకు సద్దులు కడుతూ ఇంటి మనిషిపై నిందలు వేస్తున్నడు రేవంత్ రెడ్డి. తెలంగాణ సాధించింది కేసీఆర్, సెక్షన్ 3 సాధించి కృష్ణాలో నీటి వాటా సాధించేందుకు కృషి చేశారు కేసీఆర్. 299:512 హక్కుల విషయంలో కేసీఆర్, హరీశ్ రావు సంతకం పెట్టిండు అని చూపిస్తవా, నేను పదవికి రాజీనామా చేస్తా అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్ విసిరారు. గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, కృష్ణాలో 299:512 ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే కదా..? 2013 నవంబర్ 18న నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని ఉంటుంది. ఎవరు మరణ శాసనం రాశారు తెలంగాణ నీటి హక్కులకు. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అన్ని డ్యాక్యుమెంట్లు విడుదల చేసేందుకు నేను సిద్దం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని చేతులెత్తి మొక్కుతున్నా. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి. 2015 జూన్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో ఉంటుంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు నీ అడ్వైజర్. తెలంగాణ హక్కులకు ఆనాడు వ్యతిరేకంగా మాట్లాడిండు. తెలంగాణ హక్కులను కాలరాసిన వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నవు. బాబు చెప్పు చేతుల్లో ఉన్నవా, తెలంగాణకు పని చేస్తున్నవా. గురుదక్షిణ చెల్లించాలనే తపనే తప్ప నీకు తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టవు. కేఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించాలని జోషి అంటే, లేదు లేదు అప్పగించాలని చెప్పిన వ్యక్తి ఆదిత్యా నాథ్ దాస్. అలాంటి వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నడు. ఈ తాత్కాలిక ఒప్పందంపై సంతకం ఎవరు పెట్టారు మీ సలహాదారుడు.

**కానీ రేవంత్ రెడ్డి నేను పెట్టిన, కేసీఆర్ పెట్టిండు అంటుండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.**

జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరినం. తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299 కాక, 581 టీఎంసీలు మాకు కావాలని, ఈ లెక్కంత తేలాలంటే ట్రిబ్యునల్ వేసి పంచాలని 22 పేజీల లేఖ రాసినం. 299ని మేం ఒప్పుకోలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ రాసిన మరణ శాసనం. తాత్కాలిక ఒప్పందాన్ని చూపి శాశ్వత ఒప్పందం అని అబద్దాలు చెబుతున్నడు రేవంత్ రెడ్డి. 299 లెక్కకు ద్రోహి ఆదిత్యానాథ్ దాస్, అయన పెట్టిందే ఈ రాచపుండు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షెకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. 299 శాశ్వత ఒప్పందం మేము చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము. సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. 2025లో ఈ ఏడాది 763 టీఎంసీలు మనకు వచ్చే అవకాశం ఉంది. ఈ అమాయక చక్రవర్తి 500 టీఎంసీలు చాలు అని అన్నడని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## తెలంగాణలో యూరియా కొరత





హైదరాబాద్: రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది. కేంద్రం నుంచి రావాల్సిన వాటా రాకపోవడంతో కొరత నెలకొంది. 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఉన్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారు. ఏప్రిల్, మే, జూన్ లో కేంద్రం నుంచి 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 3 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చినట్లు పేర్కొన్న మంత్రి.. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా వాడకం ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రులు ప్రకాష్ నడ్డా, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. నెలవారిగా కేటాయించిన విధంగా రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని.. యూరియా లోటు వలన రైతులు రానున్ననెలలో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. తక్షణమే రాష్ట్రానికి కేటాయించిన యూరియాను పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం..

-మొదటిపేజీ తరువాయి

గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది. కాగా.. నిన్న (మంగళవారం) పాశమైలారంలో ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిగాచి కంపెనీపై కఠిన చర్యలు తీసుకుంటామని, మానవీయకోణంలో చనిపోయిన వారి కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కోటి రూపాయలను కంపెనీ ద్వారా బాధితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే 48 గంటలు గడిచినప్పటికీ కంపెనీ ఎండీ ఘటనా స్థలికి రాకపోవడంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో ఈరోజు సిగాచి కంపెనీ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. చనిపోయిన కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు క్షతగాత్రులకు వైద్య ఖర్చులను తామే భరిస్తామని సిగాచి యాజమాన్యం పేర్కొంది.

## ఆచూకీ గల్లంతైనవారు బతికే అవకాశాలు తక్కువ




-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. సిగాచీ కంపెనీ యాజమాన్యం ప్రమాద స్థలికి వచ్చిందని.. వారితో చర్చించినట్లు దామోదర రాజనర్సింహ తెలిపారు. సిగాచీ పరిశ్రమను మంత్రితో పాటు ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీనియర్ నేత జగ్గారెడ్డి తదితరులు పరిశీలించారు. విపత్తు నిర్వహణ సిబ్బందిని అడిగి ప్రమాదం తెలుసుకున్నారు. బాధితుల బంధువులను పరామర్శించి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. కాగా, సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ప్రమాదం. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది.

## సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ప్రారంభోత్సవం చెసిన టిడిపి నాయకులు

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:



వెదురుకుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన మురళి ఆధ్వర్యంలో ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి అనంతరం ఇంటింటికి వెళ్లి సూపరిపాలనలో తొలిఅడుగు చేసిన కార్యక్రమాలు వివరించారు అనంతరం కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ టిడిపి మాజీ టిడిపి జిల్లా కార్యదర్శి మోహన మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాలు రైతు సంక్షేమ, అన్నా క్యాంటీన్లో పునరుద్ధరణ అన్నదాత సుఖీభవ సబ్సిడీ విద్యుత్, గుంతలు లేని రోడ్లు, ఇన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు చేస్తుంటే వైసీపీ నాయకులకు కళ్ళు కనిపించలేదా వైసీపీ నాయకులు వస్తే ఇంటింటికి తీసుకెళ్లి చూపిస్తామని మోహన్ మురళి అన్నారు త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి మునిచంద్రారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కిషన్ చందు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి చెంగల రాయలరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కార్యదర్శి వెంకటేష్, చెంగలపండురెడ్డి, శ్రీనివాసులు, తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలయ్య, ఏ.ఎం.సి.రెడ్డి, ధర్మారెడ్డి మోహన్ రెడ్డి, ముని రాజారెడ్డి బుజిబాబు, మురళీమోహన్, మనోహర్ నాయుడు, చిరంజీవి నాయుడు, జయచంద్రారెడ్డి, బృహస్పతిరెడ్డి, లవకుమార్, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మండలంలో భారీగా అమర్నాథ్ జన్మదిన వేడుకలు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 02:**
పలమనేరు శాసనసభ్యులు పలమనేరు టైగర్ నూతన కాలువ అమర్నాథ్ రెడ్డి జన్మదిన స్వామి పురస్కరించుకొని వీకోట పట్టణంలో భారీగా జన్మదినోత్సవ కటౌట్లను ఏర్పాటు చేసి శాసనసభ్యులను వి కోటకు సాధనంగా స్వాగతించి అమర్నాథ్ రెడ్డికు భారీగా పుష్పగుచ్చాలు సాలువాలు పండ్లు పలహారాలతో సన్మానించి అశేష జనం జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యక్షంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి అనంతరం ప్రజలకు భారీగా అన్నదానం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి వీకోట మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్ మండల క్లస్టర్ ఇన్చార్జ్ రాంబాబు తెలుగు యువత లక్ష్మణ్ మురుగేష్ పట్టు భాస్కర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలోని రజకుల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 02:**
పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం వీకోట పట్టణంలోని మరియు పరిసర గ్రామాలలోని రజకులు తమ కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని కావున మా రజకులపై దయ తలసి మాకు60 దోబీ ఘాట్లు, దోభి కమిటీ హాల్, బోరు మోటరు, బోరు బావి, నీళ్ల ట్యాంకు మంజూరు చేసి నిరపేదులైన కులవృత్తి పైనే ఆధారపడి జీవిస్తు న్న మా దోపి కులస్తులకు చేయూతను అందించి ఆర్థికంగా ఆదుకోవాలని వీకోటాలోని రజక కుల సంఘం వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వయానా వినతి పత్రాన్ని అందజేసినారు. ముఖ్యమంత్రి వినతి పత్రాన్ని పరిశీలించి ఖచ్చితంగా రజకులను ఆదుకుంటామని వారి కోరికలను నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు వీకోటలోని రజక సంఘం నాయకులు మోహన్ తెలియజేసినారు.

# క్యాన్సర్ బాదిత బాలుడికి రూ 10వేలు అందజేత

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 02:**
క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి షాహిద్‌ను మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న ఘటన మంగళవారం చోసుచేసుకుంది వివరాలిలా ఉన్నాయి... చౌడేపల్లె గడ్డం వారిపల్లె రోడ్డులో గల జగనన్న కాలనీలో నివాసమున్న షాజహాన్, నౌహీరాల కుమారుడు షాహిద్ ఇటీవల పదోతరగతి 472 మార్కులు సాధించి పాసైయ్యాడు. 2024 డిసెంబర్‌లో ఇంటి వద్ద కబడ్డీ ఆడుతుండగా జారిపడడంతో కుడి చెయ్యికు గాయమైంది. తేలికగా అనుకొన్న అతడికి చేదు అనుభవం ఎదురైంది. నొప్పి అధికంగా కావడంతో పుంగనూరు, మదనపల్లె, తిరుపతిలో వైద్యసేలందించినా ఫలితం లేకపోవ డంతో వైద్యుల సూచనల మేరకు బెంగళూరు కొలంభియా ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి బోన్ క్యాన్సర్‌గా నిర్ధారించారు. కార్పెటర్‌గా కూలీ పనులు చేస్తున్న తండ్రి సుమారు రూ:2 లక్షలు పైగా ఖర్చుచేశారు. ప్రస్తుతం కీమో థెరఫి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికంగా ఆర్థి కంగా ఇబ్బందులు పడుతున్న అతడు వైఎస్సార్ సీపీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.దామోదర రాజు దృష్టికి తీసుకెళ్ళారు. మాజీమంత్రి సహకారంతో మంజూరైన రూ:10 వేలు నగదును బాధితుడి తల్లితండ్రులకు అందజేశారు. ఇంకనూ ఆసుపత్రికి అయ్యే ఖర్చును ఎంపీ పివి. మిథున్‌రెడ్డి సహకారంతో పీఎం రిలీఫ్ పండ్‌తోపాటు తమ సహకారంతో చేయూతనిస్తామని భరోసా ఇచ్చా రు. ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దామోదరరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్తాఫ్ ఉన్నారు.



## సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి మొదటి మెట్టు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాంది



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా. కూరపాటి సత్యవేడు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీఇన్చార్జి (పార్టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ )గా సత్యవేడు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెంది న ప్రముఖ పారిశ్రామిక వేత్త కూరపాటి శంకర్ రెడ్డిని పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు నియమించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారంతో సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని నూతన ఇంచార్జ్ కూర పాటి శంకర్ రెడ్డి.

## లఘు వైష్ణవి దేవిగా అమ్మవారు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 02:**



చౌడేపల్లి మండలం పుదీపట్లలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో 7వ రోజు శ్రీలఘు వైష్ణవి అలంకారంలో దర్శనమిచ్చింది. అమ్మవారిని దర్శించుకున్న వారికి భయ నివారణ రక్షణ విజయం భూ గృహ సమస్య పరిష్కారం జరుగును ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం చేస్తారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన రామస్వామి రెడ్డి ధర్మపత్ని మాధవిలు ఉభయ దారులుగా వ్యవహరించారు.

## క్యాన్సర్ బాదిత బాలుడికి రూ 10వేలు అందజేత



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 02:**
క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి షాహిద్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న ఘటన మంగళవారం చోసుచేసుకుంది వివరాలిలాఉన్నాయి... చౌడేపల్లె గడ్డంవారిపల్లె రోడ్డులో గల జగనన్న కాలనీలో నివాసమున్న షాజహాన్, నౌహీరాలకుమారుడు షాహిద్ ఇటీవల పదోతరగతి 472 మార్కులు సాధించి పాసైయ్యాడు. 2024 డిసెంబర్‌లో ఇంటి వద్ద కబడ్డీ ఆడుతుండగా జారిపడడంతో కుడి చెయ్యికు గాయమైంది. తేలికగా అనుకొన్న అతడికి చేదు అనుభవం ఎదురైంది. నొప్పి అధికంగా కావడంతో పుంగనూరు, మదనపల్లె, తిరుపతిలో వైద్యసేలందించినా ఫలితంలేక పోవడంతో వైద్యుల సూచనల మేరకు బెంగళూరు కొలంభియా ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి బోన్ క్యాన్సర్‌గా నిర్ధారించారు. కార్పెటర్‌గా కూలీ పనులు చేస్తున్న తండ్రి సుమారు రూ:2 లక్షలు పైగా ఖర్చుచేశారు. ప్రస్తుతం కీమోథెరఫి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అతడు వైఎస్సార్‌సీపీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.దామోదరరాజు దృష్టికి తీసుకెళ్ళారు. మాజీమంత్రి సహకారంతో మంజూ రైన రూ:10 వేలు నగదును బాధితుడి తల్లితండ్రులకు అందజేశారు. ఇంకనూ ఆసుపత్రికి అయ్యే ఖర్చును ఎంపీ పివి. మిథున్‌రెడ్డి సహకారంతో పీఎం రిలీఫ్ పండ్‌తోపాటు తమ సహకా రంతో చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, దామోదరరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్తాఫ్ ఉన్నారు.

## తొలి అడుగు కార్యక్రమం కింద ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న గురజాల



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
చిత్తూరు ఎమ్మెల్యే అయినా గురజాల జగన్మోహన్ కట్టమంచి ప్రాంతం నందు విచ్చేయడం జరిగింది. తొలి అడుగు కార్యక్రమం కింద ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరి గింది. ప్రజలు అక్కరున్న సమస్యలు మరియు రోడ్డు డ్రైనేజీ సమస్యలు గురించి ఎమ్మెల్యే కి విన్నపత్రాలు సమర్పించడం జరిగింది. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అతి త్వరలో సమస్యను పరిష్కారం పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు అయినటువంటి లక్ష్మీ వెంకటాచలపతి, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోహిత్ శర్మ సరసన స్మృతి మంధాన.. భారత మూడో ప్లేయర్‌గా రికార్డు



భారత స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత ప్లేయర్ల జాబితాలో స్థానం సంపాదించింది. ఈ క్రమంలో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సరసన చేరింది. ఇంగ్లండ్ మహిళా జట్టుతో రెండో టీ20 సందర్భంగా స్మృతి మంధాన ఈ ఫీట్ నమోదు చేసింది. కాగా ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు భారత మహిళా క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌కు వెళ్లింది. ఇందులో భాగంగా తొలుత టీ20 సిరీస్ మొదలుకాగా.. మొదటి మ్యాచ్‌లో భారత్ 97 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.

### 150వ టీ20 మ్యాచ్

ఇక బ్రిస్టల్ వేదికగా మంగళవారం రాత్రి జరిగిన రెండో టీ20లోనూ ఆతిథ్య ఇంగ్లండ్‌పై.. భారత్ 24 రన్స్ తేడాతో గెలుపొందింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ముందంజలో నిలిచింది. ఇక స్మృతి మంధానకు ఇది అంతర్జాతీయ స్థాయిలో 150వ టీ20.

### రోహిత్, హర్మన్ సరసన

ఇప్పటి వరకు భారత్ తరఫున టీమిండియా దిగ్గజ కెప్టెన్ రోహిత్ శర్మ (159), మహిళా జట్టు సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ (179) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. తాజాగా స్మృతి మంధాన కూడా ఈ లిస్టులో చేరిపోయింది. కాగా 149 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో కలిపి స్మృతి మంధాన 124కు పైగా స్ట్రైక్‌రేటుతో 3873 పరుగులు సాధించింది. తద్వారా మహిళల టీ20 ఫార్మాట్లో న్యూజిలాండ్ స్టార్ సుజీ బేట్స్ తర్వాత అత్యధిక పరుగులు సాధించిన రెండో క్రికెటర్‌గా స్మృతి కొనసాగుతోంది. అంతేకాదు.. అంతర్జాతీయ టీ20లలో నాలుగు వేల మైలురాయికి కూడా స్మృతి చేరువైంది. పురుషుల క్రికెట్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం, టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు మాత్రమే ఈ ఘనత సాధ్యమైంది. ఇక భారత్ తరఫున మూడు ఫార్మాట్లలో శతకం బాదిన తొలి మహిళా క్రికెటర్‌గానూ స్మృతి చరిత్రకెక్కిన విషయం తెలిసిందే.

### రెండో టీ20లో విఫలం

ఇదిలా ఉంటే... తన 150వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో స్మృతి మంధాన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయింది. ఇంగ్లండ్‌తో తొలి టీ20లో శతకంతో చెలరేగిన ఈ ఓపెనింగ్ బ్యాటర్.. తాజాగా రెండో టీ20లో 13 బంతులు ఎదుర్కొని 13 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. బ్రిస్టల్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన హర్మన్ సేన నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 181 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 157 పరుగులకే పరిమితమైంది. దీంతో 24 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇక భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన అమన్‌జోత్ కౌర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. 40 బంతుల్లోనే 63 పరుగులతో అజేయంగా నిలవడంతో పాటు.. ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్-బ్రంట్ (13) రూపంలో కీలక వికెట్ తీసింది పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అమన్‌జోత్.

### అగ్ర స్థానానికి చేరువైన స్మృతి

భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన... అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపర్చుకొని మూడో స్థానానికి చేరింది. ఇంగ్లండ్‌తో తొలి టీ20లో సెంచరీతో విజృంభించిన స్మృతి... మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో 771 పాయింట్లతో నాలుగు నుంచి మూడో ర్యాంక్‌ను అందుకుంది. మంధాన కెరీర్‌లో ఇవే అత్యధిక రేటింగ్ పాయింట్లు కావడం విశేషం. హర్మన్‌ప్రీత్ కౌర్ అందుబాటులో లేకపోవడంతో ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్‌లో కెప్టెన్‌గానూ వ్యవహరించిన మంధాన... ఈ ఫార్మాట్‌లో తొలి శతకం తన పేరిట లిఖించుకున్న విషయం తెలిసిందే. తద్వారా మూడు ఫార్మాట్ల (టెస్టు, వన్డే, టి20)లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇప్పటికే వన్డే బ్యాటింగ్ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న స్మృతి... టీ20ల్లో సైతం ఆ దిశగా ఆడుగులు వేస్తోంది. టీ20 ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ప్లేయర్ బెత్ మూనీ (794 పాయింట్లు), వెస్టిండీస్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ (774 పాయింట్లు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి హర్మన్‌ప్రీత్ కౌర్ (12వ ర్యాంక్), షఫాలీ వర్మ (13వ ర్యాంక్), జెమీమా రోడ్రిగ్స్ (15వ ర్యాంక్) టాప్%-%20లో చోటు దక్కించుకున్నారు. బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి దీప్తి శర్మ (735 పాయింట్లు) మూడో ర్యాంక్‌లో ఉండగా... రేణుక సింగ్ (721 పాయింట్లు) ఆరో ర్యాంక్‌లో ఉంది.

## మార్కెట్ కమిటీ ఆమో దించిన తీర్మానాలను అమలు చేద్దాం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 02:**
అన్నమయ్యజిల్లా పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి అధ్యక్షతన కార్యదర్శి హరినాథ్ ఉపాధ్యక్షులు డైరెక్టర్ల తో మొదటి సమావేశంజరిగింది. 6)చిత్తూరు రోడ్డు పల్లె నెటస7) వ్యవసాయ మార్కెట్ పీలేరుప్రధానకా భవ,8) ము కార,వీటన్నిటిని ఆచరణలోకి తీసుకొచ యార్డ్ అభి నడిపిస్తూ రైతుల నిలబడతా రని ఆయద్ మార్కె టింగ్ సంచాలకులు కడప కమిషనర్,వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, సంబంధిత అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి లేఖలు పంపడం జరిగిందని చైర్మన్ రామమూర్తి అన్నారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మొదటి కమిటీ సమావేశం జరిగిన సందర్భంలో డైరెక్టర్లందరికీ శాలు వాలతో సన్మానించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రైతు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన అందరిని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేంద్రరెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు ఆదర్శ రైతు అమర్నాథ్ రెడ్డి, గోళ్ళ కిషోర్ నాయుడు,కలపరవి,పి రహంతుల్లా, రమాదేవి, లక్ష్మీకాంతమ్మ, సుబ్బయ్య, మల్లెల సాధన, వనిత, జె అనురాధ, కృష్ణ మూర్తి, ఎం రజనీశ్రీ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బర్తడే విషెస్ తెలిపిన సీఎం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 02:**
పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి, జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుప్పం నియోజకవర్గ పర్యటన నిమిత్తం వీ.కోట మీదుగా వెళ్తున్న ఆయన స్థానిక ఎగువ చెక్ పోస్ట్ నందు తన కాన్వాయ్‌ను కొద్దిసేపు ఆపారు. ఈ సందర్భంగా పలమనేరు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143